తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి  వికారాబాద్

శనివారం
1 ఫిబ్రవరి 2025 | పేజీలు : 08





# ముంచుకొచ్చింది..
# ముహూర్తాల వేళ

## మాఘమాస వేళ..మండపాలు బిజీ బిజీ

### పెళ్లిళ్ల జాతర.. కల్యాణ మండపాలు ఫుల్

- మంచి ముహూర్తాలతో సందడే.. సందడి
- నేటి నుంచే శుభగడియలు మార్చి 6 వరకు మంచి రోజులు
- నాలుగు మాసాలు పవిత్రమే అంటున్న పురోహితులు
- సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వెల్లలో పెళ్లిళ్లు

*'ఆకాశం దిగివచ్చి మబ్బులతో వేయాలి మన పందిరి.. ఊరంతా చెప్పుకొనే ముచ్చటగా జరగాలి పెళ్లంటే మరి'.. అని సిరివెన్నెల వారు మనోహరంగా ఆవిష్కరించారు.'శ్రీరస్తూ.. శుభమస్తూ.. శ్రీకారం చుట్టుకుంది పెళ్లి పుస్తకం.. ఇక ఆకారం దాల్చుతుంది కొత్త జీవితం.. ప్రతీ ఒక్కరి జీవితంలో మరచిపోలేని ఘట్టం పెళ్లి.. అటువంటి పెళ్లి ఎప్పుడు చేసుకోవాలంటే.. ఎవరైనా వెంటనే చెప్పే మాసం.. మాఘమాసం.. ఎందుకంటే పెళ్లిళ్లకు పెట్టింది పేరు మాఘ మాసం ఈ మాసంలో ఉన్నంత బలమైన ముహూర్తాలు మరే మాసంలోను ఉండవని పండితులు, పురోహితులు చెబుతున్నారు. అందుకే అందరూ మాఘ మాసానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తారు. ఈ మాసంలోని ముహూర్తాల్లో పెళ్లిళ్లు చేసుకుంటే.. దాంపత్య జీవితం నిండు నూరేళ్ల పాటు సుఖ, సంతోషాలతో ఉంటుందని పురోహితులు చెబుతున్నారు. ఈ కారణంగా ఉమ్మడి మెదక్  జిల్లాలోని కల్యాణ మండపాలు ముందుగానే బుక్ అయిపోయాయి.*

హైదరాబాద్ ప్రతినిధి, జనవరి 31 (జనం సాక్షి)

# కెసిఆర్ అసెంబ్లీకి రా..
# లెక్కతో సహా చెప్తా..

- సరిగ్గా కర్ర లేకుండా  నిలబడలేవు..
- ఫామ్ హౌస్ నుండి బయటికి వస్తావా..
- కాలం చెల్లిన వెయ్యి రూపాయల నోటు నువ్వు..

**షాద్ నగర్ (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో జరిగిన బహిరంగ సభ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  హాజరై ప్రసంగించారు. గత పదేళ్ల బిఆర్ఎస్ హాయంలో తెలంగాణ రాష్ట్రాన్ని గత పాలకులు అప్పుల  కుప్పగా మార్చారని బిఆర్ఎస్ నేతల నిర్బంధలను అరాచకాలను బరించలేని తెలంగాణ  ప్రజలు  కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్ట బెటరని అందుకే రోజుకు 20 గంటలు కష్టపడి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నమని ఇక కేసీఆర్ ఫామ్ హౌస్ నుండి బయటకి వస్తానని అనడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.



## అక్రమ నిర్మాణాలపై చర్యలేవి?

చర్యలు తీసుకొని, ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడండి అంటు వేడుకోలు



2




## 'రామాయణ కల్పవృక్షం' ప్రారంభం

- మూడు రోజులు కళా ప్రియులకు కనువిందే..

# ముంచుకొచ్చింది..ముహూర్తాల వేళ!

**హైదరాబాద్ ప్రతినిధి, జనవరి 31 (జనం సాక్షి) :** పుష్యమాసం ముగిసింది. రాష్ట్రంలో పెళ్లి కళతో కళకళ రానుంది. మాఘ మాసం ఆరంభమవ్వడంతో శుక్రవారం నుంచి కల్యాణ ఘడియలు సమీపిస్తున్నాయి. పెళ్లిళ్ల బాజాల, భజంత్రీలతో సహా బరాత్ మోత మోగనుంది. మాఘ, ఫాల్గుణ మాసాలలో 25 శుభ ముహూర్తాలున్నట్లుగా పంచాంగకర్తలు, పూజారులు, బ్రాహ్మణులు చెబుతున్నారు. దీంతో వివాహాలను కుదుర్చుకునే పెళ్లి చూపులు, మాటా ముచ్చట్లు వేగవంత మయ్యాయి. ఈ నెల 31 నుంచి శుభ రోజులు మొదలై, మార్చి 6వ తేదీ వరకు పెళ్లి తతంగాలు జరుపుకోవచ్చని పురోహితులు చెబుతున్నారు.

**పవిత్రమైన నాలుగు మాసాలు**

అత్యంత పవిత్రమైనవి శ్రావణం, కార్తీకం, మార్గశిరం, మాఘ మాసాలుగా చెబుతారు. ఈ మాసాలు అత్యంత శ్రేష్టమైనవి. ముఖ్యంగా మాఘ మాసంలో సూర్యభగ వానుడిని ఆరాధిస్తే.. ఆరోగ్యం కుదుటపడుతోందని, అంతేకాదు.. ఈ మాఘమాసం శుభకార్యాలు అనువైన మాసం. ఈ మాసంలో వసంత పంచమి, రథ సప్తమి, భీష్మ ఏకాదశి, శివరాత్రి పర్వదినాలు వస్తాయి. ఈ మాసం శుభకార్యాలకు నెలవు. ముఖ్యంగా వివాహాలు, అక్షరాభ్యాసాలు, నామ కరణాలు, గృహప్రవేశాలు.. ఇలా ఏ శుభకార్యం చేసిన ఈ మాసాలలో మంచి రోజులు.

**మాంగల్యం తంతునానేనా**

మాంగల్యం తంతునానేనా... మమజీవన హేతునా.. అంటూ వేదమంత్రాలు వినిపి స్తుంటే వధూవరులు మూడుముళ్ల బంధంతో ఒక్కటయ్యే మధురక్షణం అద్భుతం. ప్రస్తుతం పురోహితులకు కూడా జిల్లాలో మంచి డిమాండ్ ఉంది. ఒక పురోహితుడు ఒకేరోజు నాలుగైదు వివాహాలు జరిపించే పరిస్థితి నెలకొంది. వీరికి కూడా వివాహ సమయాల్లో చేతినిండా ఆదాయమే. ఒక్కో వివాహానికి స్థాయిని బట్టి రూ.5 వేల నుంచి రూ.20 వేల వరకు దక్షిణ రూపంలో వసూలు చేస్తున్నారు. పల్లెటూరు లో ఒక్కో పెళ్లి కి రెండు వెల నుండి రూ. 5 వెల వరకు తీసుకొంటున్నారు.

**కల్యాణ వేదికలకు కళ**

ఒకప్పుడు ఎవరి ఇంటి ముందు వారు పెళ్లి చేసుకునే సంప్రదాయం కనుమరు గైంది. కల్యాణ మండపాలకు గిరాకీ పెరిగింది. కల్యాణ మండపంలో కన్నా ఇంటి దగ్గర చేస్తే అయ్యే ఖర్చు ఎక్కువని అందరూ భావిస్తున్నారు.. దీంతో ఆలయాలు, కల్యా ణ మండపాలు, హొటళ్ల లో పెళ్లి చేసుకునేందుకు ఎక్కువ మంది మక్కువ చూపిస్తున్నారు. ఆర్థిక స్థితిగతులను బట్టి వేదిక లను ఎంపిక చేసుకుంటున్నారు. గతంలో కనీస సౌకర్యాలతో ఉన్న కల్యాణ మండపం అద్దె రూ.10 వేల నుంచి రూ.20 వేల మధ్య ఉండేది. ప్రస్తుతం రూ.30 వేల నుంచి రూ.60 వేల వరకు చెల్లించాల్సి వస్తోంది. ఫంక్షన్ హాళ్లయితే రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు అద్దె పలుకుతున్నాయి.



## అక్రమ నిర్మాణాలపై చర్యలేవి?

**కీసర , జనవరి 31(జనం సాక్షి):** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అక్రమార్కులు మున్సిపాలిటీ కార్యాలయం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే అడ్డగోలుగా నిర్మాణాలను చేపడుతున్నారు. మరో పక్క అనుమతి కొంత తీసుకొని నిర్మాణం మరింత అన్నట్లు చేపడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమార్కులకు మున్సిపాలిటీ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధుల అండ దండలతోనే అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోకుండా నిద్రమత్తులో మునిగిపోతున్నారన్న విమర్శలున్నాయి.

**టౌన్ ప్లానింగ్ అధికారి మౌనమెందుకు..?**

దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో విచ్చలవిడిగా షెడ్లు, బిల్డింగ్‌లు ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మాణాలు జరుగుతున్నాయి. అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారి, మున్సిపల్ శాఖ అధికారులు మౌనంగా ఉంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## హెచ్‌యూజే సంఘం పేరును అక్రమంగా వినియోగిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

- **కార్మిక శాఖ అడిషినల్ కమిషనర్ గంగాధర్‌కు హెచ్ యూజే నేతల ఫిర్యాదు**



**హైదరాబాద్, జనవరి 31(జనం సాక్షి):** హైదరాబాద్ గడ్డపై తొలిసారి ప్రభుత్వ గుర్తింపు పొందిన స్థానిక జర్నలిస్టుల సంఘం "హైదరాబాద్ యునియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యూజే. రి.నెం.B-2794.) పేరును అనధికారికంగా ఉపయోగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని హెచ్ యూ జే ప్రతినిధి బృందం కార్మిక శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. రిజిస్టర్డ్ హెచ్ యూజే సంఘం అధ్యక్షులు బి అరుణ్ కుమార్, కార్యదర్శి బి జగదీశ్వర్ నేతృత్వంలో ప్రతినిధి బృంధం శుక్రవారం కార్మిక శాఖ అదనపు కమిషనర్ డా.గంగాధర్, జాయింట్ కమిషనర్ సునీత గోపాల్ దాస్ తో సమావేశమయ్యారు.

జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళుతూ వాటి పరిష్కారానికి హెచ్ యూ జే నిఖార్సుగా పనిచేస్తున్నదని చెప్పారు. తెలంగాణ యునియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీ యూ డబ్లూ జే) సంఘం తమ హైదరాబాద్ యూనిట్ కు అనధికారికంగా 'హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యూ జే ) పేరును ఉపయోగిస్తున్నారని వారికి ఫిర్యాదు చేశారు. దానికి సంబంధించిన ఆధారాలు అందజేశారు. ఇండియన్ ట్రేడ్ యునియన్ యాక్టు, 1926 ప్రకారం 2007వ సంవత్సరం జూన్ 27న కార్మిక శాఖలో హెచ్ యూ జే రిజిస్ట్రేషన్ జరిగిందని, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) అనుబంధ సంఘంగా హెచ్ యూ జే కొనసాగుతోందని వారికి వివరించారు. అనధికారికంగా తమ సంఘం హెచ్ యూ జే పేరు వాడుతున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వారు కార్మిక శాఖ అదనపు కమిషనర్ డా.గంగాధర్ ను కోరారు. దీంతో ఆయన స్పందించి విచారణ చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని గంగాధర్ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో హెచ్ యూజే ట్రెజరర్ బి.రాజశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంగ్ర నవీన్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ సీహెచ్ మధుకర్, హెచ్ యూజే ఉపాధ్యక్షులు ఎం.రమేష్, జి. రేణయ్య, జాయింట్ సెక్రెటరీలు ఎం.జీవన్ రెడ్డి, అచ్చిన ప్రశాంత్, టీడబ్లూజేఎఫ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ విజయానంద్, నాయకులు హరి ప్రసాద్, రోజారాణి, పలువురు సీనియర్ జర్నలిస్టులు ఉన్నారు.

## లో వోల్టేజి సమస్యల పరిష్కారానికి కృషి

**డిఈ జాన్ పోతురాజు**



**మేడ్చల్, జనవరి 31 (జనంసాక్షి)** మేడ్చల్ సబ్ స్టేషన్ పరిధిలో లో వోల్టేజ్ సమస్యను దశలవారీగా పరిష్కరిస్తున్న ఏడి రాజమల్లేశం, కన్స్ట్రక్షన్ ఏడి అరుణ లను డిఈ జాన్ పోతురాజు అభినందించారు. ఈ సందర్భంగా జాన్ పోతురాజు మాట్లాడుతూ మేడ్చల్ సబ్ స్టేషన్ పరిధిలో లోవోల్టేజ్ సమస్యల నివారణకు ఏడి రాజమల్లేశం, సబ్ స్టేషన్ లో కన్స్ట్రక్షన్ ఏడి అరుణ పథకం ప్రకారం సమస్యల నివారణకు చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. కిష్టాపూర్ 33/11 కె వి సబ్ స్టేషన్ పరిధిలో నూతనంగా కేఎల్ఆర్ ఫీడర్ ను ప్రారంభించారు. ఈ ఫీడర్ ఏర్పాటుతో కేఎల్ఆర్ ఫేస్ వన్, కేఎల్ఆర్ ఫేస్ 2, కేఎల్ఆర్ ఫేస్3, లోని పలు కాలనీలలో లో వోల్టేజ్ సమస్యలు, తగ్గడమే కాకుండా ఎన్జీవో కాలనీలో మరింత నాణ్యమైన విద్యుత్తును అందించగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు రాంబాబు, శ్రీనివాస్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డినీ కలిసిన సి.పెంటయ్య



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31 (జనంసాక్షి):** ఫరూఖ్ నగర్ మండలం మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాలలో 150వ వార్షికోత్సవంలో పర్యటన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం మొగిలిగిద్ద గ్రామం వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద ల్యాండ్ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సి. పెంటయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ కలిసి స్వాగతం పలికారు .

## పేకాట రాయుళ్లపై కేసు

**నగదుతో పాటు నాలుగు మొబైల్ ఫోన్లు సీజ్**

**శంకర్పల్లి జనవరి 31( జనంసాక్షి ) :** పేకాట స్థావరంపై ఎస్ఓటి పోలీసులు దాడి చేసి నలుగురు వ్యక్తులను పట్టుకోవడంతో పాటు నగదు నాలుగు మొబైల్ ఫోన్ లను సీజ్ చేశారు. ఈ సంఘటన శంకరపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయిబాబా సినిమాహాల్ పక్కన గల ఒక రూమ్ లో చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంగా శంకర్ పల్లి -గండిపేట రహదారిపై సాయిబాబా సినిమా హాల్ పక్కన గల ఒక రూమ్ లో నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్టు పక్కా సమాచారంతో శుక్రవారం ఎస్ఓటి పోలీసులు శంకర్ పల్లి పోలీసులు సంయుక్తంగా దాడి చేశారు. నలుగురు వ్యక్తులను పట్టుకోవడంతోపాటు రూ. 34670/- నగదు తో పాటు నాలుగు మొబైల్ ఫోన్లను సీజ్ చేయడం జరిగిందని శంకర్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు మండలం భానూరు గ్రామానికి చెందిన మొగిలి గారి వెంకటరామిరెడ్డి, చేవెళ్ల మండలం ఎంకేపల్లి గ్రామానికి చెందిన రాజేందర్ రెడ్డి, శంకర్పల్లి మండలం పరివేద గ్రామానికి చెందిన గుర్రాల భరత్ రెడ్డి, చేవెళ్ల మండలం ఎన్కేపల్లి గ్రామానికి చెందిన బండి నాగయ్య తోపాటు అసాంఘిక కార్యకలాపాలకు గదిలో సౌకర్యాలు కల్పించినందుకు సదరు యజమాని పైన కూడా కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎవరైనా సరే అసాంఘిక లేదా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వాళ్ల పరిసరాలు వాడుకోవడానికి సహకరిస్తే వాళ్లు కూడా ఆ నేరంలో భాగంగా నే పరిగణిస్తూ వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## సంగీత, నృత్య మహోత్సవం 'రామాయణ కల్పవృక్షం' ప్రారంభం

**మూడు రోజులు కళా ప్రియులకు కనువిందే..**

**హైదరాబాద్, జనవరి 31 (జనంసాక్షి) :** అత్యంత ప్రతిష్ఠాత్మక సంగీత, నృత్య మహోత్సవం 'రామాయణ కల్పవృక్షం' కార్యక్రమాన్ని హైదరాబాద్ సీసీఆర్‌టీ క్యాంపస్‌లో లోక్‌సభ సభ్యులు తేజస్వి సూర్య ప్రారంభించారు. శంకరానంద కళాక్షేత్రం, నాట్యారంభా సంస్థల ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ మద్దతుతో నిర్వహిస్తున్న ఈ మూడో సంచికలో ఈ మూడు రోజుల ఉత్సవంలో భారతీయ సంప్రదాయ కళలు, కళారూపాలు ప్రతిబింబించనున్నాయి. ఈ ఉత్సవం దేశంలోని అత్యుత్తమ శాస్త్రీయ కళాకారుల ప్రదర్శనలకు వేదిక కానుంది. ఈ సందర్భంగా ప్రముఖ నర్తకి డాక్టర్ ఆనంద శంకర్ జయంత్ మాట్లాడుతూ రామాయణ కల్పవృక్షం మన జీవితంలోకి శ్రీరాముడి చైతన్యాన్ని తిరిగి తీసుకు వస్తుందని చెప్పారు. ఈ మూడు రోజులూ రాముడి పాత్రను నృత్యం, సంగీతం, హరికథ తదితర ప్రదర్శనల ద్వారా పరిచయం చేయనున్నామని తెలిపారు. పండితుల ప్రేరణాత్మక ఉపన్యాసాలు, ప్రదర్శనలు, హస్తకళలు తదితర ఎన్నో కలవన్నారు. ఈ ఉత్సవం కళలు, ఆధ్యాత్మికతతో శ్రీరాముడి తాత్విక బోధనలలోకి తీసుకెళ్లనుందని చెప్పారు.



సాయంత్రం ముఖ్య ఆకర్షణగా 'రామరస' కళానుభూతి, భక్తి సమ్మిళితమైన అద్భుతమైన ప్రదర్శనల సమాహారం కలదన్నారు. దీనిలో సంగీత ప్రముఖులు రంజని - గాయత్రి నిరీక్షిత సంగీత కృతి 'రామా బై రాగ' ప్రదర్శన, హరికథ కళా నిపుణురాలు విశాఖ హరి వారి 'రామాయణం :ది లైఫ్-గివింగ్ ట్రీ', రుక్మిణీదేవి అరుండలే రూపొందించిన ప్రముఖ నృత్య రూపకం 'శబరి మోక్షం,' కలాక్షేత్ర ఫౌండేషన్ ద్వారా ప్రదర్శన, మణిపూర్‌లోని జేఎన్ మణిపురి డాన్స్ అకాడమీ ద్వారా 'మణిపురి రాస్, పుంగ్, ఢోల్ చోలామ్' నృత్య ప్రదర్శనలు ఉంటాయన్నారు.

# హత్యా కేసులో నిందితునికి జీవిత ఖైదు

### జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి

**తాండూరు జనవరి 31(జనంసాక్షి) :** గత సంవత్సరం 23 లో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యా నేరం లో నిందితునికి ఈ జీవిత ఖైదు మరియు వేయి రూపాయల జరిమానా, నేరస్థుడు ఒకవేళ వేయి రూపాయల జరిమానా కట్టకపోతే 6 నెలల సాధారణ జైలు శిక్ష విదిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం తీర్పు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి తెలిపారు. కేసుకు సంబందించిన వివరాలు.. 2023 సంవత్సరం లో తాడూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతారాం పేట్ లో నివాసం ఉంటున్న బార్యభర్తలలో (బార్య అనసూయ మృతురాలు)ను భర్త మ్యాతరి శాంత కుమార్ తాగి వచ్చి కొట్టి చంపినాడు అని మృతురాలి అన్న మొంగరగని శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి తాండూర్ పట్టణ సిఐ కె.రాజేందర్ రెడ్డి కేసు నమోదు చేయగా , ప్రస్తుత తాండూర్ పట్టణ సిఐ సంతోష్ కుమార్ ఛార్జ్ షీట్ ను సమర్పించగా వాదోపవాదనలు విన్న డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి మరియుడాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం నిందితుడు మ్యాతరి శాంత్ కుమార్ కు జీవిత ఖైదు మరియు వేయి రూపాయల జరిమానా, నేరస్థుడు ఒకవేళ వేయి రూపాయల జరిమానా కట్టకపోతే 6 నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడే విదంగా పని చేసిన పీపీ పి.సుధాకర్ రెడ్డి, మొదటి ఐఓలు కె.రాజేందర్ రెడ్డి,ప్రస్తుత సంతోష్ కుమార్,ప్రస్తుత డిఎస్పి బాలకృష్ణ రెడ్డి, సిడిఓ సలీం పాషా, బ్రీఫింగ్ ఆఫీసర్లు బి.వీరన్న లకు జిల్లా ఎస్పీ అభినందించారు.

# వాహనదారులు ప్రతి ఒక్కరు రహదారి నియమాలు పాటించాలి

### - ఇబ్రహీంపట్నం ఆర్టీవో సుభాష్ చంద్రారెడ్డి



**తుర్కయంజాల్ జనవరి 31 (జనంసాక్షి) :** ప్రతి ఒక్కరు రహదారి నియమాలు అనుసరించుకుంటూ వాహనాలు నడపాలని ఇబ్రహీంపట్నం ఆర్టీవో సుభాష్ చంద్రారెడ్డి అన్నారు. జనవరి 1న మొదలైన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా మన్నెగూడ ఆర్టీవో ఆఫీసు నుంచి ఇంజాపూర్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్‌చంద్రారెడ్డి మాట్లాడుతూ నెల రోజుల పాటు పలు పాఠశాలలు, కాలేజీల విద్యార్థులకు, ఆటో, వాహనాల డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని, సీటు బెల్టు విధిగా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల, సెల్ ఫోన్‌లో మాట్లాడటం, నిద్రలేమితో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. 18 ఏళ్ల లోపు పిల్లలు వాహనాలు నడపొద్దని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రసాద్‌రావు, ఎంవీఐలు శ్రీనివాసరెడ్డి, సుశీల్‌రెడ్డి, మున్ని, ఏఎంవీఐ అనూష, కానిస్టేబుళ్లు ధనుంజయ, జగన్, లక్ష్మణ్, హోంగార్డులు రేణయ్య, బాలకృష్ణ, శ్రీనివాస్, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అబ్బం కన్స్ట్రక్షన్ నిర్లక్ష్యంతో విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి

- ఘటనస్థలిలో బిజెపి నాయకులు
- నీరుడు శేఖర్ ముదిరాజ్ స్పందించి అధికారులకు ఫిర్యాదు చేయడంతో పెను ప్రమాదం తప్పింది



**రాజేంద్రనగర్,జనవరి31(జనం సాక్షి) :** రహదారులను వెడల్పు చేస్తూ కొత్తగా రోడ్లను వేస్తున్న అధికారులు రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాల్సిన బాధ్యత వారిపై ఉందని బిజెపి సీనియర్ నాయకుడు కిస్మత్పూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్ ఆరోపించారు. శుక్రవారం రాక్ చర్చ్ అబ్బం కన్స్ట్రక్షన్ నిర్లక్ష్యంతో బిల్డింగ్ ప్రాంతంలో ఉదయం ఓ లారీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో విద్యుత్ స్తంభం కాస్త నేల కోరగడం తో పెద్ద ఎత్తున శబ్దంతో విద్యుత్ వైర్ల మధ్య రాపిడి తో పెద్ద శబ్దంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. అదృష్టవశాత్తూ ప్రమాద సమ యంలో ఈ రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని, గత వారం సైతం కిస్మత్పూర్ పోచమ్మ దేవాలయం వద్ద ఉన్న విద్యుత్ స్తంభాన్ని కారు ఢీకొట్టడంతో ఒకరోజు పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, విషయం తెలుసుకొని హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న నీరుడు శేఖర్ ముదిరాజ్ విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించి విద్యుత్ సరఫరాను నిలిపి వేయించారు. అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని, రోడ్లపై ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# లారీ, బొలెరో వాహనాలు ఢీ

### తప్పిన పెను ప్రమాదం,బొలెరో డ్రైవర్,కు స్వల్ప గాయాలు



**తలకొండపల్లి జనవరి 31(జనంసాక్షి):** తలకొండపల్లి నుండి ఆమనగల్ వెళ్లే ప్రధాన రహదారిపై గ్రామ సమీపంలోని లింగాయకుంట కల్వర్టు వద్ద శుక్రవారం లారీ,బొలెరో వాహనం ఎదురుగా ఢీ కొనడంతో లారీ వెనుక భాగంలోని టైర్లు ఊడిపోయి రోడ్డుకు అడ్డంగా లారీ పడిపోయిన సంఘటన చోటు చేసుకుంది.ఈ ప్రదేశంలో రోడ్డు కొద్దిగా మలుపు ఉండడంతో వేగంగా వచ్చిన బొలెరో వాహనం లారీ వెనుక భాగంలోని టైర్లును ఢీకొట్టింది దీంతో లారీకి ఉన్న నాలుగు టైర్లు ఊడి పడిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.ఈ రోడ్డు ప్రమాదంలో బొలెరో వాహనం నడుపుతున్న డ్రైవర్ కు సల్ప గాయాలైనట్లు తెలిపారు.వేగంగా వచ్చిన రెండు వాహనాలు ఒకదానికి ఒకటి ఢీకొనడంతో రోడ్డుకు అడ్డంగా లారీ పడిపోయింది.దీంతో ట్రాఫిక్ మొత్తం జామ్ అయిపోయింది. విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు జెసిబి సాయంతో లారీని రోడ్డు ప్రక్కకు తొలగించి ట్రాఫిక్,ను క్లియర్ చేశారు.లారీ హైదరాబాదుకు చెందినదిగా,బొలెరో వాహనం ఆమనగల్ మండలానికి చెందిన బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందినదిగా పోలీసులు గుర్తించారు.ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగనందున పోలీసులు గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.



# బొంరాస్ పేట ఎంపీడీవో వెంకన్ గౌడ్‌కు ఉత్తమ సేవ పురస్కారం

### అందజేసిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్

**బొంరాస్ పేట, జనవరి 31(జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ చేతుల మీదుగా బొంరాస్ పేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకన్ గౌడ్ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఉత్తమ సేవ పురస్కారం అందుకోవడం పట్ల కార్యాలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# భారాస చేష్టలు సిగ్గుచేటు

- మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ
- అధ్యక్షుడు మేరు జితేందర్



**రాజేంద్రనగర్, జనవరి 31 (జనంసాక్షి) :** గత 10 సం.లు పాలించిన భారాస తెలంగాణ రాష్ట్రంను అప్పుల పాలు చేసి కోలుకోకుండా దీవాలాగా మార్చిందని, గురువారం గాంధీ వర్ధంతి రోజు చిత్రపటానికి వినతిపత్రం ఇవ్వడం భారాస కు సిగ్గుచేటు అని మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేరు జితేందర్ ఆరోపించారు. గురువారం గాంధీ వర్ధంతి తో చిత్రపటానికి వినతి పత్రం అందించడం పట్ల నిజమైన 420 గా భారాస నేనని ఆయన విమర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారాస పాలనలో అప్పుల కుప్ప గా మార్చి అధోగతి గా ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడి లో పెట్టి సంవత్సర లోపు ఇచ్చిన గారంటీ లు అమలుకు కృషి చేసి మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, గృహజ్యోతి పథకం, 10 సంవత్సరాల నుంచి పేదలకు లేని కొత్త రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ ని రూ. 10 లక్షలకు పెంచామని, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చాము, రైతు భరోసా కింద సంవత్సరానికి రూ.12000, చరిత్ర లో తొలిసారి 2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, రైతు కూలీ ల కి ఆర్థిక సహాయం అందించిన ఏకైక ప్రభుత్వం ఇలా ప్రతి రంగం లో అందరిని కలుపుకొని పోతున్న ప్రభుత్వం మీద భారాస చేసే చిల్లర ఆరోపణలని ప్రజలు పట్టించుకోరని ఆయన విమర్శించారు. ఎమ్మెల్సీ ఎలక్షన్ లో కాండిడేట్ కూడా లేని పార్టీ మనుగడ కోసం చిల్లర కామెంట్స్ చేస్తే సహించేది లేదన్నారు. మణికొండ మున్సిపాలిటీ కి మేలు చేసింది ఏమి లేదనీ, మొదటి నుంచి మణికొండ వాసులు భారాస ను వ్యతిరేకిస్తున్నా విషయం మర్చిపోవద్దని ఆయన భారాస హయాంలో మణికొండకి తీవ్ర నష్టం జరిగిందని, మనకి రావాల్సిన ఫండ్స్ ఏవి కూడా రిలీజ్ చేయలేదు, వందల కోట్ల మున్సిపల్ నిధులను దారి మళ్లించిన చరిత్ర భారాస పార్టీ దే నని, ఇకనైనా పద్దతి మార్చుకొని నడిస్తే ప్రజల్లో విశ్వాసం ఉంటుందని లేనిచో ప్రజలే ముందు ముందు తగిన గుణపాఠం చెప్తారని ఆయన తో పాటు మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగం కిరణ్ కుమార్, యూత్ ప్రెసిడెంట్ కస్తూరి సతీష్, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం లు ఆరోపించారు.



# మణికొండ సమస్యలపై సీడీఎంఏ అధికారికి భారాస వినతి పత్రం

**రాజేంద్రనగర్,జనవరి31(జనంసాక్షి) :** మణికొండ మున్సిపాలిటీలో పలు సమస్యలపై భారాస అధ్యక్షుడు సీతారాం ధూలిపాళ ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి సీడీఎంఏ అధికారికి మణికొండ మునిసిపాలిటీ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినతి పత్రంలో మున్సిపాలిటీలో ట్రాఫిక్ సమస్య మరమ్మత్తులు లేని రహదారులు, త్రాగునీటి సమస్య తీవ్రత, మురుగు నీరు పారుదల విషయాలు కాగా పుప్పాల గూడ గ్రామ పరిధిలో అంబేద్కర్ భవనం నిర్మించడానికి గతంలో 49 లక్షలు మంజూరు కాగా, ఆ నిధులు తెలపాలని, తాత ముత్తాతల నుండి స్మశాన వాటికకు వెళ్ళడానికి దారి ఉండగా అట్టి దారిని మూసివేయడం పై ప్రజల ఇబ్బంది పడుతున్నారని అట్టి రహదారి తిరిగి ప్రారంభించాలని పలు సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ళ ధన్రాజ్, ఉపేంద్ర నాథ్ రెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య , అందె లక్ష్మణ్ రావు, జి. విఠల్, ఏర్పుల శ్రీకాంత్,జి. రాఘవేందర్, సంగం శ్రీకాంత్, ప్రకాష్ పాల్గొన్నారు.

## పైలెట్ రోహిత్ రెడ్డి రాకతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులలో నూతన ఉత్సవం



**తాండూరు జనవరి 31(జనంసాక్షి) :** గత కొంతకాలంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తాండూర్ నియోజకవర్గ ప్రజలకు దూరంగా ఉన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తన నివాసానికి చేరుకోవడం తో బిఆర్ఎస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు తరలివచ్చారు. దీంతో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులలో నూతన ఉత్సాహం నేలకొంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ సత్తా ఏంటో చూపాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలతో కాలం వెళ్లదీస్తుందని విమర్శించారు. అమలు కానీ హామీలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## బీజేవైఎం జాతీయ అధ్యక్షులు తేజస్వి సూర్యకు శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం



**శంషాబాద్, జనవరి 31 (జనంసాక్షి) :** హైదరాబాద్ పర్యటనలో భాగంగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న బీజేవైఎం జాతీయ అధ్యక్షులు తేజస్వి సూర్యకు శంషాబాద్ విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికిన జాతీయ నాయకులు సాయి ప్రసాద్, బీజేవైఎం తెలంగాణ అధ్యక్షులు మహేందర్, బీజేవైఎం నాయకులు బిజెపి నాయకులు హాజరయ్యారు.

## బిజెఎంసీ నూతన భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్,జనవరి31(జనం సాక్షి) :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవనం రూ.12.80 కోట్ల తో నిర్మించిన భవన నిర్మాణ ప్రారంభం 8 నెలల తర్వాత ఎట్టకేలకు ప్రారంభానికి మోక్షం దక్కింది. ప్రజా ప్రతినిధుల పాలన ముగిసిన తర్వాత నియోజకవర్గంలోని పలు కార్పొరేషన్, మున్సిపాలిటీ నిధులతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి బుధవారం మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దుదిల్ల శ్రీధర్ బాబు ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా శుక్రవారం నూతన కార్పొరేషన్ భవనంను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కమిషనర్ శరత్ చంద్ర , మాజీ కార్పొరేటర్లు నాయకులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్పొరేషన్ నూతన భవనం ఫిబ్రవరి 6న ప్రారంభం కాబోతుందని , ఇప్పుడున్న ఇరుకు కార్పొరేషన్ లో ప్రజలు అవస్థలు పడకుండా నూతన భవనం విశాలంగా వెసులుబాటు ఉండడంతో కార్పొరేషన్ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సాగర్ గౌడ్ అస్లాంబిన్ అబ్దుల్లా, ఎం.రాము, స్థానిక కాంగ్రెస్ నాయకులు గోకరి సురేష్ గౌడ్, కృష్ణారెడ్డి, సయ్యద్ కాజా పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన





- **కాటమయ్య గుట్టపైకి దాదాపు రూ.10 లక్షలతో సి.సి రోడ్డు నిర్మాణం పూర్తి చేసి దేవాలయ అభివృద్ధికి సుంకి రెడ్డి కృషి**
- **పూజల్లో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్-టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి**

**కడ్తాల్ ఆమనగల్ జనవరి 31(జనంసాక్షి):** శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి అనుగ్రహంతో ఆమనగల్ పట్టణం పచ్చగా పసిడి పంటలతో ఆహ్లాదకరంగా ఉండాలని,ప్రతి కుటుంబం చల్లగా ఉండాలనీ ఐక్యత పౌండేషన్ చైర్మన్ తెలంగాణ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమనగల్ కంఠ మహేశ్వర స్వామి దేవాలయంలో శ్రీపబ్బతి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపనతో పాటు శ్రీ రేణుకా ఎల్లమ్మ,శ్రీ మైసమ్మ, నవగ్రహాలు మరియు కౌండిన్య మహర్షి దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి, కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజాలు నిర్వహించి,స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు సుంకి రెడ్డి రాఘువేందర్ రెడ్డి,ని శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి మాట్లాడుతూ..పబ్బతి ఆంజనేయస్వామి వారి ఆశీర్వాదాలతో ప్రజలందరూ అందరు సుఖ సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరుకున్నానని అన్నారు.తదనంతరం కంఠ మహేశ్వరస్వామి దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. కాటమయ్య గుట్ట పైకి ఐక్యత ఫౌండేషన్ ద్వారా 280 మీటర్లు సి.సి రోడ్డును రూ,10 లక్షలతో నిర్మాణం పూర్తి చేసి దేవాలయ అభివృద్ధి తోడ్పాటును అందించిన చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి,కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్,సింగిల్ విండో డైరక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,దేవాలయ కమిటీ చైర్మన్ చుక్క అల్లాజీ గౌడ్,సెక్రటరీ గంగా రవీందర్ గౌడ్,దేవాలయ కమిటీ సభ్యులు వెంకటయ్య గౌడ్,సతీష్ గౌడ్,సురేష్ గౌడ్,లతో పాటు కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు,తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్,సినీయర్ నాయకులు రచ్చ శ్రీరాములు, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అనిల్ గౌడ్,జనరల్ సెక్రటరీ అభినవ్ రెడ్డి,మల్లేష్ నాయక్, మండల ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి, కృష్ణ యాదవ్, మైసయ్య, యువజన నాయలు భరత్ గౌడ్,రాజేందర్ నాయక్, కమిటీ సభ్యులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన కమిషనర్



**మల్కాజిగిరి,జనవరి31(జనంసాక్షి)** పదవీ విరమణ పొందిన ఎస్ఓటీ డీసీపీ.మురళీధర్ అనుభవాన్ని, నైపుణ్యాన్ని అధికారులు స్ఫూర్తిగా తీసుకోవాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు.రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో ఎస్ఓటీ డీసీపీగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన మురళీధర్ ను కమిషనర్ సుధీర్ బాబు నేరెడ్ మెట్ లోని రాచకొండ కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేకంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, సబ్ ఇన్స్పెక్టర్ గా సర్వీస్ ప్రారంభించి పోలీసు శాఖలోని అన్ని విభాగాలలో వివిధ స్థాయిల్లో సమర్థవంతంగా పనిచేసి తన ప్రతిభాపాటవాలు మరియు చక్కటి పనితీరుతో అంచెలంచెలుగా ఎదిగి డీసీపీ స్థాయికి చేరుకోవడం అభినందనీయం అని పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పనిచేసే సమయంలో క్షేత్రస్థాయిలో ఎన్నో సంఘర్షణలను, ప్రాణాపాయ పరిస్థితులను ఎదుర్కొంటూ విధులు నిర్వర్తించిన మురళీధర్ నిబద్ధతను ఆయన ప్రత్యేకంగా శాలువాలతో సత్కరించి ప్రశంసించారు. అధికారులు అందరూ మురళీధర్ అనుభవాన్ని, నైపుణ్యాన్ని స్ఫూర్తిగా తీసుకుని పని చేయాలని సూచించారు. డీసీపీ మురళీధర్ తో పాటు పదవీ విరమణ పొందుతున్న ఎల్బి నగర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి లను సీపీ శాలువాలతో సత్కరించి అభినందించారు. వృత్తి పట్ల మురళీధర్ అంకితభావాన్ని, తోటి అధికారులు,సిబ్బందితో వారి స్నేహపూర్వక ప్రవర్తనా శైలిని, సహకార గుణాన్ని, నాయకత్వ లక్షణాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిపి మల్కాజిగిరి పద్మజ, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి ఎస్ఓటి రమణారెడ్డి, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్, డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, పలువురు అదనపు డీసీపీలు, ఏసిపిలు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్ భద్రారెడ్డి, కృష్ణారెడ్డి, ఇతర అధికారులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## థీమ్ పార్కు తరహాలో అభివృద్ధికి ప్రతిపాదనలు : చందానగర్ డిసి



**శేరిలింగంపల్లి, జనవరి 31 (జనం సాక్షి) :** ప్రజలకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని అందించేలా చందానగర్ సర్కిల్ పరిధిలో అన్ని పార్కులను సుందరీకరించే దిశగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామని చందానగర్ సర్కిల్ ఉప కమీషనర్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు చందానగర్ సర్కిల్ పరిధిలోని అపర్ణ కమ్యూనిటీలో జిహెచ్ఎంసి కి చెందిన ఎకరానికి పైగా పార్కు స్థలాన్ని అభివృద్ధి చేయాలని కోరుతూ అపర్ణ కమ్యూనిటీ ఫెడరేషన్ అధ్యక్షురాలు రాణిరెడ్డి నేతృత్వంలో ఫెడరేషన్ ప్రతినిధులు శుక్రవారం చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు బయోడైవర్సిటీ, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్, సానిటేషన్ విభాగం అధికారులతో కలిసి డిప్యూటీ కమిషనర్ సదరు పార్కును సందర్శించారు. ఇందులో భాగంగా పార్కులో ఏపుగా పెరిగిన చెట్లతోపాటు బండరాళ్లు, కంపచెట్లను పరిశీలించడం జరిగింది. దీంతోపాటు ఒకవైపు పార్కు గోడను తొలగించి భారీ కేడింగ్ వేయడంపై డిసి ప్రత్యేక దృష్టిని సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కు స్థలం ఆక్రమణకు గురికాకుండా తక్షణమే గోడ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని, పనికిరాని చెట్లను చెత్తాచెదారాన్ని శుభ్రం చేయాల్సిన అవసరం ఉందని ఇంజనీరింగ్ అధికారులకు డిసి మోహన్ రెడ్డి సూచించారు. ఫెడరేషన్ భాగస్వామ్యంతో పార్కును మరింత సుందరీకరించి థీమ్ పార్క్ తరహాలో అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని, ఏ మేరకు తగిన ప్రణాళికలను సిద్ధంచేసి ఉన్నతాధికారులను ప్రతిపాదనలను పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు. విలువైన పార్కు స్తలాల రక్షణతో పాటు విభిన్నమైన థీమ్ పార్కు తరహాలో అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. అపర్ణ పరిసరాలలో నివసించే వందలాది కుటుంబాలకు ఈ పార్కు ఎంతగానో దోహదపడే అవకాశం ఉందని ఫెడరేషన్ అధ్యక్షురాలు రాణిరెడ్డి డిసికి తెలియజేశారు. పార్కు అభివృద్ధిలో తమ తోడ్పాటును అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ కెవిఎస్ఎన్‌రాజు, డిఈ దుర్గాప్రసాద్, సర్కిల్ వైద్యాధికారి డాక్టర్ రవి, టిపిఎస్ రాకేష్, యుబిడి అధికారి సమీర, ఫెడరేషన్ ప్రతినిధులు విక్రమ్, రమేష్, డాక్టర్ రాజారామ్, డాక్టర్ నారాయణరెడ్డి, పద్మ, రాగిణి పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

**మల్కాజిగిరి,జనవరి31(జనంసాక్షి) :** అనారోగ్యంతో బాధపడుతూ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న అర్హులైన వారు ముఖ్యమంత్రి సహాయనిధి ని సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు.వినాయక నగర్ డివిజన్ కి చెందిన పలువురు అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు.ఈ మేరకు వైద్య ఖర్చుల నిమిత్తం సాయి నగర్ కు చెందిన కిరణ్ కుమార్ 60,000 సంతోషి మ నగర్ కు చెందిన అక్షయ్ యాదవ్ 20,500రూపాయల చెక్కులు మంజూరు అయ్యాయి. దీంతో బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాధితులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం సంక్షేమ సహాయనిది పేదలు అనారోగ్యానికి గురైన సమయంలో వారికి ఆపన్న హస్తంలా ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి బద్దం పరశురాం రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తులసి సురేష్, డివిజన్ కార్యదర్శి బాలకృష్ణ గుప్తా, సీనియర్ నాయకులు ఫరీద్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడులకు తెలంగాణ స్వాగత గుమ్మం

**తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్**



**హైదరాబాద్ సిటీ, జనవరి 31(జనంసాక్షి) :** విదేశీ పెట్టుబడులకు తెలంగాణ స్వాగత గుమ్మంగా మారిందని తెలంగాణ స్టేట్ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రానున్న రోజులలో హైదరాబాద్ మహా నగరాన్ని ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రైల్ మధ్యలో రేడియల్ రోడ్లు పారిశ్రామిక క్లస్టర్లు ఇలా అనేక అంశాలకు సంబంధించి తెలంగాణ భవిష్యత్తు ప్రణాళికలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దావోస్ వేదికగా ఆవిష్కరించారని ఆనందం వ్యక్తం చేశారు.రూ. 1,78,950 కోట్ల విలువచేసే పెట్టుబడులను తెలంగాణకు రావడం అంటే ఆశామాశి కాదని వీటితో దాదాపు 50 వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో శరవేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అందరికన్నా ముందుగా అందిపుచ్చుకునే హైదరాబాదులో, ప్రపంచ స్థాయి సదస్సు నిర్వహించడమే కాకుండా ప్రత్యేకంగా ఏఐ సిటీ నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆ రంగంలో విస్తరించాలని సంస్థలలో విశ్వాసాన్ని పెంచిందని హైదరాబాదు కేంద్ర బిందువుగా డేటా సెంటర్లను నెలకొల్పడానికి ఐటి కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయంటే అందుకు ప్రభుత్వ ప్రోత్సాహకంగా నిలుస్తున్న తీరు ఆయా సంస్థలకు నమ్మకం కలిగిస్తుందని అన్నారు. రానున్న రోజులలో ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలులో హైదరాబాద్ ముందుంటుందని ఎలాంటి వాయు కాలుష్యం లేని ఎలక్ట్రిక్ వాహనాలపై రోడ్డు టాక్స్ రిజిస్ట్రేషన్ చార్జీల మినహాయిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మంచి ఫలితాలు అందిస్తోందని ఎలక్ట్రికల్ వాహనాల అమ్మకాలు పెరగడం కాలుష్యకారక వాహనాలు తగ్గించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ఎంతగా కట్టుబడి ఉందో అర్థం అవుతుందని, మూసి ప్రక్షాళన కూడా హైదరాబాద్ నగర భవిష్యత్తుకు ఒక బృహత్తరమైన ప్రణాళిక అని పేర్కొన్నారు. పోటీ ప్రపంచంతో ఈ మాట అనాలంటే ఎంతో దూర దృష్టి ధైర్యం కావాలి. మార్గ నిర్దేశం చేసే శక్తి సామర్థ్యాలు ఉండాలి తెలంగాణ అన్ని రంగాలలో పురోభివృద్ధి సాధించడానికి జరుగుతున్న ప్రయత్నాలను మనస్ఫూర్తిగా స్వాగతిద్దాం. "కలిసి రాని వారిని ఏం చేస్తాం వారి ఇష్టం వారు కేవలం ఫామ్ హౌస్ లకే పరిమితం". పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణ మారుతున్నదని పేర్కొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

**మల్కాజిగిరి,జనవరి31(జనసాక్షి) :** అనారోగ్యంతో బాధపడుతూ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న వారు ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. మౌలాలి డివిజన్ ఆర్టీసీ కాలనీ కృష్ణానగర్ కు చెందిన ముస్కాన్ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. చికిత్స కు అవసరమయ్యే డబ్బులు వారితో లేకపోవడంతో ముస్కాన్ కుటుంబ సభ్యులు స్థానిక బిఆర్ఎస్ నాయకుల దృష్టికి తీసుకువెళ్లడంతో సమస్యను ఎమ్మెల్యేకు వివరించారు. వెంటనే స్పందించిన ఆయన ముస్కాన్ చికిత్సకు అవసరమయ్యే మూడు లక్షల 70 వేల ఎల్ఓసి పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. దీంతో బాధితుడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. దినేష్ కుమార్, మహమ్మద్ నవాబ్, బుద్ధి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ట్రాఫిక్ సమస్యలను పరిష్కరిస్తాం



**ఉప్పల్ జనవరి 31 ( జనం సాక్షి):** ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాల్లో తలెత్తుతున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ట్రాఫిక్ సీఐ లక్ష్మీ మాధవి తెలిపారు. పలుచోట్ల ఉన్న సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లుగా తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా రోడ్ సేఫ్టీ నియమ నిబంధనలు పాటించాలని, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పథకం రాకపోతే.. ఇలా చేయండి



**ఉప్పల్ జనవరి 31 ( జనం సాక్షి):** ఉప్పల్ డివిజన్ పరిధిలోని చిల్కానగర్, ఉప్పల్, రామంతపూర్, హబ్సిగూడ డివిజన్ ప్రాంతాలకు చెందిన ప్రజలు ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సిడీ లాంటివి రాకపోతే ఉప్పల్ సర్కిల్ కార్యాలయానికి వచ్చి సంప్రదించాలని డీసీ ఆంజనేయులు సూచించారు. అప్లికేషన్లను పరిశీలించి, తగిన సమాచారం అందిస్తామని తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**మల్కాజిగిరి, జనవరి31 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం లబ్ధిదారులకు అందజేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్ లలో కొత్తగా వివాహం చేసుకొని దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ శాది ముబారక్ చెక్కులను తహసీల్దార్ మరియు కార్పొరేటర్ల తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదింటి ఆడపిల్లలకు పెద్దన్నగా ఆలోచించి, ఆడపిల్లల వివాహాలకు సహకరించాలనే సహృదయయంతో కేసిఆర్ ప్రారంభించిన కల్యాణలక్ష్మి పథకాన్ని కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన తులం బంగారం లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మేకల సునీత యాదవ్, శ్రావణ్ కుమార్, సునీత శేఖర్ యాదవ్,మీనా ఉపేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, సీనియర్ నాయకులు రావుల అంజయ్య, బద్దం పరశురామ్ రెడ్డి, కరం చంద్,మురుగెశ్,రాము యాదవ్, భాగ్యానంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిక



**తాండూరు జనవరి 31జనంసాక్షి)** మోసపూరిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని యాలాల మండలం పగిడ్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష్, సాయిలు మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శుక్రవారం పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పైలెట్ రోహిత్ రెడ్డి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఆరు గ్యారెంటీలపై గ్రామాల్లో ప్రజలు కాంగ్రెస్ నాయకులను నిలదీస్తున్నారని, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. దేవుడు లాంటి కేసీఆర్ ను వదులుకొని దున్నపోతుకు ఓట్లు వేసినందుకు గ్రామాల్లో ప్రజలు బాధపడుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, సర్పంచ్ బసిరెడ్డి తదితరులు ఉన్నారు.

## కార్యకర్తలు అండగా బీఆర్ఎస్ పార్టీ

**రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన పైలెట్**



**తాండూరు జనవరి31( జనంసాక్షి)**పార్టీ నాయకులు కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండలం అడ్కిచర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త చాకలి నరసింహులు అనారోగ్యంతో మృతి చెందాడు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగిన నర్సింలకు 2 లక్షల ఇన్సూరెన్స్ మంజూరు కాగా దానికి సంబంధించిన చెక్కును పైలెట్ రోహిత్ రెడ్డి శుక్రవారం నర్సింలు సతీమణి లక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, సర్పంచ్ జనార్ధన్ రెడ్డి తదితరలు ఉన్నారు.

## సేరెనిటి పాఠశాలలో ఘనంగా మొదలైన వార్షికోత్సవ వేడుకలు



**కీసర , జనవరి 31(జనం సాక్షి):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సేరెనిటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలు పాఠశాల అధినేత నోముల జంగి రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా మొదలయ్యాయి. ఈ వేడుకలు రెండు రోజుల పాటు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే విద్య తో పాటు సంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటూ సమాజసేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

## పదో తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్రంలో పోటీ పరీక్షలు



**మర్పల్లి జనవరి 31 (జనంసాక్షి)** పదో తరగతి చదువుతున్న విద్యార్థుల విద్యార్థులకు శుక్రవారం భౌతిక శాస్త్రంలో పోటీ పరీక్షలను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పరీక్షల్లో వివిధ పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. నిర్వహించిన పోటీ పరీక్షల్లో మొదటి బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ రావులపల్లి పాఠశాలకు లో చదివే అభినయ్ కుమార్, తెలంగాణ మోడల్ స్కూల్ లో చదివే శ్రీజ, రెండో బహుమతి తెలంగాణ మోడల్ స్కూల్ కు చెందిన అపూర్వ లు గెలుచుకున్నారు. గెలుచుకున్న విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాధికారి అంజిలయ్య చేతిలో మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మదన్ చారి, వెంకటయ్య, సంపత్ కుమార్, మల్లికార్జున్, అనంతయ్య, శ్రీనివాస్, లింగస్వామి, అరుణ, జోషి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధ నౌక గద్దర్‌కు ఘన నివాళులు

**మేడ్చల్ జిల్లా మాల సంఘం కన్వీనర్ గుజ్జుక పరుశురాం**



**కీసర , జనవరి 31(జనం సాక్షి):** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అర్జీకే కాలనీలో మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దివంగత ఉద్యమ కెరటం, మహా విప్లవ కవి, ప్రజా యుద్ధనౌక గద్దర్ 77 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు సంఘం మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం మాట్లాడుతూ గద్దర్ కు ఎన్నో అవార్డులు తీసుకునే అవకాశాలు ఉన్నప్పటికి వాటన్నింటినీ తొసిపుచ్చారని, ప్రజలు అతన్ని గొప్పగా ప్రజా యుద్ధ నౌకా అనే అవార్డు ద్వారా పిలుస్తారని ఆ గౌరవం ఒక్క గద్దర్ కు మాత్రమే దక్కుతుందనీ కొనియాడారు. అనంతరం అమరహే గద్దర్ అన్న...అమరహే గద్దర్ అన్న అని నినాదాలు చేయడం జరిగింది. కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోతే రాజేంద్ర ప్రసాద్, మాజీ అధ్యక్షురాలు పాడుగుల రూపా చంద్రమౌళి, సంఘం సభ్యులు వేంకటేశ్వర రావు, దుబాయ్ రాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో కొత్తగా క్లినిక్ ప్రారంభం



**శామీర్ పేట్ ( జనంసాక్షి ) :** మూడుచింతలపల్లిలో శుక్రవారం రోజు మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో కొత్తగా క్లినిక్ ను ప్రారంభించారు. గ్రామాలలో పేద ప్రజలు, హాస్పిటల్ కి రాలేని వారు ఆ క్లినిక్ లలో చూపించు కోవాలని కోరారు. ఈ క్లినిక్ లలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు,చెవి, ముక్కు,గొంతు,వరిబీజము, బీజకుట్టు,గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు,గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చుడడం జరుగుతుందని ఉచిత పరీక్షలు, మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు.టెస్టులు ,ఆపరేషన్ అవసరము ఉన్న వీరిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు,టెస్టులు చేయ్యడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ కామిడి మధుసూదన్ రెడ్డి , కామిడి వెంకట నరసింహ రెడ్డి, సదశివ రెడ్డి, సోలాగోని రాజు గౌడ్, అతవెల్లి రాజుగౌడ్, హాస్పిటల్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ శివరామకృష్ణ, ప్రిన్సిపాల్ నేగి, డాక్టర్ సుదర్శన్,సిఈఓ ఇనేష్, సిఏఓ సత్యంరెడ్డి, మార్కెటింగ్ ఇంచార్జి కుమార స్వామి,హాస్పిటల్ సిబ్బంది, డాక్టర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రవీందర్



**మర్పల్లి జనవరి 31 (జనంసాక్షి)** గ్రామాల అభివృద్ధి ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రవీందర్ అన్నారు. మండలం పరిధిలోని దార్గులపల్లి గ్రామానికి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద మంజూరైన సిమెంటు రోడ్డును శుక్రవారం గ్రామస్తులతో కలిసి పూజా కార్యక్రమం చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చొరవతో అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన కొనియాడారు. గ్రామాల అభివృద్ధి కొరకు సీసీ రోడ్లను మంజూరు చేయించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో వికారాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ నిఖిల్ రెడ్డి, మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కోటి గారి జగదీశ్వర్, సురేష్, ఎండి రఫీయొద్దీన్, మహేష్, మర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు సురేష్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకట రవి, గొల్ల కృష్ణ, పరశురాములు, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**ఉప్పల్, జనవరి 31( జనం సాక్షి):** రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలోని మెయిన్ లైబ్రరీ వద్ద ఓయూ జెఏసి చైర్మన్ మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులు పెద్ద ఎత్తున ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. మోతిలాల్ మాట్లాడుతూ చట్టబద్ధమైన జాబ్ క్యాలెండర్ నిరుద్యోగుల సమస్యలపై నేటి నుంచి నిరవధిక శాంతియుత ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. చట్టబద్ధమైన జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## కాప్రా చెరువు నాలా ఆక్రమిస్తున్న వారిపై

# చర్యలు తీసుకోవాలి

### సిసిఎస్ ప్రతినిధి పద్మారెడ్డి




**కాప్రా, జనవరి 31 (జనంసాక్షి) :** కాప్రా చెరువు నాలా రోజురోజుకీ కబ్జాలతో కుచించుకుపోతోందని, మురుగు నీటి ప్రవాహం తగ్గడంతో కంపు వాసనతో నాలా పరిసర కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని జిహెచ్ఎంసి, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టాలని చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు, నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం చక్రిపురం సాకేత్ ప్రధాన రహదారిలో మారుతి కాలనీ బ్రిడ్జి కల్వర్టు వద్ద భవన నిర్మాణ, ప్లాస్టిక్ వ్యర్థాలతో నాలా 30 ఫీట్ల మేర కబ్జాకు గురైన పట్టించుకునే వారే కరువయ్యారని స్థానిక కుటుంబాలు, సంక్షేమ సంఘం ప్రతినిధులు, మహిళలు ఆందోళనకు దిగారు. కాప్రా చెరువు నుంచి నాగారం చెరువు వరకు ప్రవహించే నాలా దారి పొడవున కబ్జాలకు గురవుతున్న చర్యలు చేపట్టకపోవడం సహించరాని విషయమని కుటుంబాలు బ్రిడ్జిపై నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ పటేల్, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్, కాప్రా మండల తహసిల్దార్ సుచరిత, ఇరిగేషన్ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి కబ్జాకు గురవుతున్న కాప్రా చెరువు నాలాను పరిరక్షించి బాధ్యులైన వారిపై చర్యలు చేపట్టాలని చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, నాయకులు నేమూరి మహేష్ గౌడ్, కశువజల విద్యాసాగర్, సోనియా గాంధీ నగర్ మారుతి కాలనీ, గాంధీ నగర్ సంక్షేమ సంఘాల అధ్యక్షులు కనకయ్య, శ్రీనివాస్ నాయక్, పలుగుల రమణ, లంక దాసరి సుధాకర్ తదితరులు విజ్ఞప్తి చేశారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### బీసీ మహిళా బషీరాబాద్ మండల అధ్యక్షురాలుగా కొత్తూరు విరమణి

### నియామక పత్రం అందజేసిన జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్

తాండూరు, జనవరి31( జనంసాక్షి) మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారంనియోజవర్గం బషీరాబాద్ మండల బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలుగా గొట్టిగ కలాన్ గ్రామానికి చెందిన కొత్తూరు విరమణి ఎన్నికయ్యారు. జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ విరమణికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ విరమణి గత కొన్ని సంవత్సరాలుగా మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారని విరమణి లాంటి మహిళను బషీరాబాద్ మండల అధ్యక్షురాలుగా నియమించడం బీసీ సంఘంకు అదనంగా బలాన్ని చేకూరుస్తుందన్నారు. ప్రతి గ్రామంలో బీసీ సంఘం కమిటీలను నియమించే సత్తా విరమణికి ఉందన్నారు. జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య సూచన మేరకు విరమణికి నియామక పత్రం అందజేశామని రాజ్ కుమార్ అన్నారు. విరమణి మాట్లాడుతూ నాపై నమ్మకముతో బషీరాబాద్ మండల అధ్యక్షురాలుగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు, జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కు, రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళ అధ్యక్షురాలుగా నియమితులైన



విరమణికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా మహిళా అధ్యక్షురాలు మధులత శ్రీనివాస్ చారి, అనిత ,నరసమ్మ, మంజుల, రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్ ,జిల్లా బీసీ నాయకులు గడ్డం వెంకటేష్, సోషల్ మీడియా ఇన్చార్జ్ బసవరాజ్, యువ నాయకులు జుంటుపల్లి వెంకట్ ,సయ్యద్ లాల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఉద్యోగికి ఉద్యోగరీత్యా పదవీ విరమణ తప్పనిసరి

### మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి

**బొంరాస్ పేట, జనవరి 31 (జనం సాక్షి):** ఉద్యోగరీత్యా ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చౌదర్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడుగా పనిచేసిన అప్పిడి ఉపేందర్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ శేరి రాజేష్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ఉద్యోగరీత్యా అందరి మన్ననలు పొందాలన్నారు.ఉపాధ్యాయ వృత్తి ప్రతి విద్యార్థిని ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయుడు కీలక పాత్ర పోషిస్తాడన్నారు.ఈ కార్యక్రమంలో బొంరాస్ పేట,కొడంగల్ మండలాల ఎంఈఓలు హరిలాల్,రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బకారం మల్లయ్య, బకారం చంద్రశేఖర్, అనిల్ కుమార్, శివరాజ్ తదితరులు ఉన్నారు.



## ఆపదలో ఉన్నవారిని ఆదుకునేదే సీఎం రిలీఫ్ ఫండ్

**శంషాబాద్, జనవరి 31 ( జనంసాక్షి ) :** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన నివాసంలో శుక్రవారం అందజేశారు. శంషాబాద్ మండలం నర్కుడా గ్రామానికి చెందిన వెంకటయ్య కుమారునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అందజేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ఆపద సమయాల్లో సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ ద్వారా సామాన్యులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. చికిత్స కోసం వేచించిన డబ్బును సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధితులకి అందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ గ్రామాల్లో అనారోగ్యాల బారిన పడ్డ వారు సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ ఆపద సమయాల్లో వాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిరాటి రాజు, శ్రీనివాస్, ఆలయ డైరెక్టర్లు నీరటి అశోక్, గుండాల విశ్వనాథం, రక్షిత్ గౌడ్, నరసింహా, వికాస్ గౌడ్, అఖిల్ పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్దే అంతిమ లక్ష్యం





- మియాపూర్ డివిజన్ పరిధిలో భూగర్భ డ్రైన్ ఏజీ వ్యవస్థ మరింత పటిష్టం : రాష్ట్ర పిఎసి చైర్మన్ అరికెపూడి

**శేరిలింగంపల్లి, జనవరి 31 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం విశ్వ నగరంగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో ఆ అభివృద్ధికే తలమానికంగా నిలిచిన శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్ది అభివృద్ధి పదంవైపు నడిపించడమే తన అంతిమ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు 79.58 కోట్ల రూపాయల ఎస్ఎన్డిపి పథకానికి సంబంధించి ప్రభుత్వ నిధుల అంచనా వ్యయంతో ఆయా డివిజన్ల పరిధిలో చేపట్టనున్న నాలా విస్తరణ పనులకు సంబంధించి శుక్రవారం ఆర్సిసి బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులకు కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, గంగాధర్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎన్డిపి ఫేస్ – 2 లో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో 79.58 కోట్ల రూపాయల అంచనా తో నాలా విస్తరణ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం శుభ పరిణామం అన్నారు. అనంతరం మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పరిధిలో వర్షపునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనేలా భారీ నిధులతో చేపట్టనున్న నాలా విస్తరణ పనులతో విప్లవాత్మక అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

మియాపూర్ డివిజన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మరింత ప్రతిష్టంగా ముందుకు తీసుకువెళ్లడం ద్వారా మురుగునీరు, వర్ష నీటిపారుదలకు శాశ్వత పరిష్కారం లభించేలా కార్యాచరణను చేపడుతున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. ఈ మేరకు హెచ్ఎంటి స్వర్ణపురి ప్రాధాన్య రహదారి కమాన్ నుండి అబ్దుల్ కలాం విగ్రహంవరకు 75 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అరికెపూడి మాట్లాడుతూ ఓవైపు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తూనే మరోవైపు మియాపూర్ డివిజన్ హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీలో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మరింత పటిష్టంగా నిర్మాణం చేపట్టేలా ప్రత్యేక చూపించడం జరుగుతుందన్నారు. డ్రైనేజీ మరమ్మత్తు పనులను త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్డిపి అధికారులు ఈఈ సత్యనారాయణ, డిఈ రాజు, ఏఈ మహేందర్ రెడ్డి, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ జికె దుర్గాప్రసాద్, డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు దుర్గం వీరేష్ గౌడ్, అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, కాశీం, జయంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డు సభ్యులు కవిత, గోపాలకృష్ణ, శ్రీకళ, వెంకటేశ్వర్లు, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, సీనియర్ నాయకులు రాంచందర్, జనార్దన్ రెడ్డి, పద్మారావు, గోవింద్ చారి, నర్సింహారెడ్డి, .ఏఈ సంతోష్, వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్, మాదాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, హెచ్ఎంటి కాలనీ అధ్యక్షులు దేవేంద్రరావు, అసోసియేషన్ సభ్యులు దశరథరావు, శివరామరాజు, విరూపాక్షయ్య, రామారావు, రమేష్ చంద్ర, శ్రీపతి శర్మ, నరేంద్రరెడ్డి, మధుసూదన్ రెడ్డి, బాలయ్య, విద్యాసాగర్, మూర్తి, సురేష్, విద్యానంద చారి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగస్తులకు పదవి విరమణ తప్పనిసరి

### సమాజంలో ఉపాధ్యాయ వృత్తి కీలకం

**తాండూరు జనవరి 31(జనంసాక్షి) :** ప్రభుత్వ ఉద్యోగస్తులకు పదవి విరమణ తప్పనిసరి అని ఆర్బిఓఎల్ సీఈవో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని ఎస్వీ ఆర్ గార్డెన్స్ లోయాలాల్, బషీరాబాద్ ఎం.ఈ.ఓ సుధాకర్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి హాజరై, సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత కీలకమన్నారు. తల్లిదండ్రులు అడుగులు నేర్పితే గురువులు విద్య నేర్పుతారని వెల్లడించారు. విద్యతోనే ఉన్నత విలువలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టీచర్లు తదితరులు ఉన్నారు.

## ఆలూర్ ఎంపీటీసీ-2 పరిధిలోకి న్యాలట, సింగప్పగూడ గ్రామాలను కలపొద్దు

### ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన ఆలూర్, ఎన్కేపల్లి గ్రామస్తులు



**చేవెళ్ల,జనవరి 31 (జనంసాక్షి) :** ఆలూర్ ఎంపీటీసీ -2 పరిధిలోకి న్యాలట, సింగప్పగూడ గ్రామాలను కలపొద్దని ఆలూర్ గ్రామస్తులు పేర్కొన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో హిమబింధుకు ఆలూర్ ఎంపీటీసీ-2 పరిధిలోకి సింగప్పగూడ, న్యాలట గ్రామాలను కలపకూడదని వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా ఎన్కేపల్లి ఎంపీటీసీ పరిధిలోకి గొల్లపల్లి గ్రామాన్ని కలపకూడదని చెవెళ్ల ఎంపీడీవోను శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన వారిలో ఆలూర్, ఎన్కేపల్లి గ్రామస్తున్నారు.

## ఉద్యోగ విరమణ ఎంఈఓ సుధాకర్ రెడ్డి



**బషీరాబాద్,జనవరి 31 (జనం సాక్షి) :** మండల పరిధిలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులకు వెన్నుముక్కలాగా ఉంటూ ఉపాధ్యాయులకు, సలహాలు సూచనలు ఇస్తూ విద్యార్థి,విద్యార్థులకు సకాలంలో స్పందిస్తూ విద్యా అభివృద్ధి లో ముందుకు సాగే మండల విద్యాధికారి ఎస్.సుధాకర్ రెడ్డి ఉద్యోగ విరమణ పొందారు. తాండూరు పటణం లో ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమ సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో విద్యార్థులు ఆటపాటలతో నాయకులకు స్వాగతలు పలికారు. అదేవిధంగా పిఆర్టియు మండల శాఖ పక్షాన మండల విద్యాధికారి ఎస్.సుధాకర్ రెడ్డికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.



మర్పల్లి మండల కేంద్రం యూనియన్ బ్యాంక్ లో అటెండర్ గా పనిచేస్తున్న అశోక్ కుమార్ శుక్రవారం పదవి విరమణ పొందారు. ఆయనకు శాలువతో సత్కరించారు. గత 17 సంవత్సరాలుగా బ్యాంకులో పనిచేసిన ఆయన క్రమశిక్షణతో స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్నాన లను పొందాలని, పదవి విరమణ అనేది అనివార్యమని ప్రతి ఒక్క ఉద్యోగి పదవి విరమణ పొందుతారని వారి భావి జీవితం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని బ్యాంకు సిబ్బంది అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ రమేష్, రుషాని, శాస్త్రి, చార్ కొండ, నర్సింలు, తుల్జారం తదితరులు పాల్గొన్నారు.

– మర్పల్లి జనవరి 31 (జనంసాక్షి)

# కళకళలాడుతున్న చేవెళ్ల మండల విద్యా వనరుల కేంద్రం





- దాతల కృషి అభినందనీయం మండల విద్యాధికారి పురందాస్

**చేవెళ్ల, జనవరి 31 (జనంసాక్షి)** చేవెళ్ల మండలంలోని ప్రధానోపాధ్యాయుల సమావేశం శుక్రవారం రోజు మండల విద్యా మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యాధికారి పురందాస్ ప్రధానోపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ... చేవెళ్ల మండల దాతల కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు. శిథిలావస్థలోనున్న చేవెళ్ల మండల విద్యా వనరుల కేంద్రం దాతల సహకారంతో పూర్వ వైభవాన్ని సంతరించుకొని ప్రస్తుతం కళకళలాడుతుందని అన్నారు. చేవెళ్ల గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి శైలజ ఆగిరెడ్డి, దేవర సమతా వెంకట్ రెడ్డి, చేవెళ్ల గ్రామ వాస్తవ్యులు తిరుపతి రెడ్డి, మరియు రిటైర్డ్ ఉపాధ్యాయులు హనుమంత్ రెడ్డిల యొక్క కృషి కారణంగా ఈ భవనం కళ కళలాడుతుందని అన్నారు. భవనానికి మరమ్మత్తులు నిర్వహించడం పెయింటింగ్ వేయడంతో పాటుగా అవసరమైన ఫర్నిచర్ ను సమకూర్చడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో దాతలను ఆహ్వానించి ఉపాధ్యాయ సంఘం నాయకులు మండల విద్యాధికారి సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో దాతలు బండారి శైలజా ఆగిరెడ్డి, మరియు సమతా వెంకట్ రెడ్డి లు మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ ఎల్లప్పుడూ ముందుంటామని వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి నిష్ణాతులైనటువంటి ఉపాధ్యాయులు ఉన్నారని, పేద బడుగు బలహీన విద్యార్థుల అభ్యున్నతికి వారు నిరంతరం కృషి చేస్తున్నారని ఉపాధ్యాయుల యొక్క కృషిని కొనియాడారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఖాజా పాషా మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యారంగా నికి ప్రభుత్వ పాఠశాలలకు సేవలు అందిస్తున్న దాతలు అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డీసీసీ ఉపాధ్యక్షుడు బండారీ ఆగిరెడ్డి, మాజి ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు మల్లారెడ్డి, శ్రీకాంత్, ప్రవీణ్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయ సంఘం డివిజన్ నాయకులు వెంకటయ్య, జిల్లా మరియు మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు అక్బర్, మునీర్ పాష, రాజశేఖర్, ప్రవీణ్, దయానందం, హరి, నర్సింలు, వెంకటేష్, మున్నూరు రాజశేఖర్, శివానందం, దయానందం పాల్గొన్నారు.

## నాబార్డ్ పోస్టర్ ఆవిష్కరణ

**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి జనవరి 31 (జనంసాక్షి):** రాబోవు 2025-26 సంవత్సరానికి నాబార్డ్ ద్వారా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ పోస్టర్‌ను శుక్రవారం కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఆయన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాబార్డ్ ప్రతి జిల్లాకు ప్రతి సంవత్సరం పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్‌ను సిద్ధం చేసిందని సూచించారు. ప్రాధాన్యతా విభాగంలో జిల్లాలో అందుబాటులోని భౌతిక మరియు ఆర్థిక సామర్థ్యాన్ని అంచనా వేస్తుందన్నారు.దీన్ని ఆధారం చేసుకుని, జిల్లాలోని లీడ్ బ్యాంక్ జిల్లాలోని వివిధ బ్యాంకుల ద్వారా అమలు చేయడానికి వార్షిక జిల్లా క్రెడిట్ ప్లాన్ని సిద్ధం చేసిందని తెలియజేశారు. రంగారెడ్డి జిల్లాకు సంబంధించి 2025-26 పీఎల్‌పీని లాంఛనంగా ఆయన ప్రారంభించారు.



## మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా శరత్ చంద్ర

**మొయినాబాద్ జనవరి, 26 (జనం సాక్షి):** మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ గా శరత్ చంద్ర బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల నూతనంగా ఏర్పాటైన మొయినాబాద్. అజీజ్ నగర్ . ఎంకేపల్లి. హిమయత్ నగర్ . చిల్కూర్ . పెద్దమంగళారం. ముర్తుజ్ సురంగల్. ఎనిమిది గ్రామపంచాయతీలతో కూడిన మున్సిపల్ కమిషనర్ గా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర ఇన్చార్జిగా సోమవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. గ్రామాల్లోనూ పర్యటిస్తున్నారు.

## ప్రతి సంవత్సరం పంచాయతీ నిధులు ఆడిటింగ్ తప్పనిసరి జిల్లా సీనియర్ ఆడిటింగ్ అధికారి ఎంఏ ఫేరోజ్



**మొయినాబాద్,జనవరి 31(జనం సాక్షి):** ప్రతి సంవత్సరం గ్రామాల్లో పంచాయతీ అధికారులు నిర్వహించిన గ్రామ అభివృద్ధికి సంబంధించిన నిధులు వాటి బిల్లులను ఆడిటింగ్ చేయడం జరుగుతుందని జిల్లా సీనియర్ ఆడిటింగ్ అధికారి ఎంఏ ఫేరోజ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామ పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన బిల్లులు, వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 సంవత్సరానికి సంబంధించి పంచాయతీ పాలనలో ఖర్చు చేసిన నిధులు, వాటి బిల్లులను ఆడిటింగ్ చేస్తున్నట్లు సూచించారు. ఎలాంటి అవకతవకలు జరిగినా ఉన్నతాధికారుల దృష్టికి తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామ పంచాయితీలో అభివృద్ధి పనులకు ఖర్చుచేసిన వాటి బిల్లులు రికార్డులకు సరిపోను ఉన్నప్పుడే వాటిని పరిశీలించి నమోదు చేస్తున్నట్లు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరెడ్డి, కారోబార్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## దర్గాకు వెళ్లేందుకు సర్వే చేసి దారి కోసం చర్యలు తీసుకోవాలి



**కొడంగల్ ,జనవరి31(జనం సాక్షి):** కొడంగల్ పట్టణ శివారులోని కోస్గి రోడ్డు లో గల షేక్ సాహబ్ దర్గా కు దారి లేక పోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ విజయ్ కుమార్ కు వినతి పత్రం అందించారు. సర్వే నెం.888, 889 లో వెనక భాగంలో దర్గా కు దారి ఉండేదాని, కానీ ఇటీవలే దర్గా సమీపంలో ఓ వ్యక్తి భూమిని కొనుగోలు చేసి దర్గా కు వెళ్లే దారిని బంద్ చేశారని తెలిపారు. సర్వే చేసి దర్గా కు వెళ్లేందుకు దారి కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు రెండు రోజుల్లో అట్టి సర్వే నెంబర్ లో సర్వే చేయిస్తామని తహసీల్దార్ తెలిపినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కరీం, డాక్టర్ హాదీ, సయ్యద్ ఖైరత్ లీ ఖాద్రి, ఎండీ. ఖాసీం, షబ్బీర్ అలీ, అహ్మద్ ఖాన్, సయ్యద్ ఇసక్ పాషా, జాహేద్ హుసేన్, వాహేద్ రజ, అబ్దుల్ సత్తార్, అబ్దుల్ ఖాదర్, నిసారుల్లా ఖాన్, సయ్యద్ అబ్దుల్ రహేమాన్ పాల్గొన్నారు.

## నిమ్స్‌లో ఉద్యోగుల పదవీ విరమణ

### - సన్మానించిన నిమ్స్ డైరెక్టర్



**ఖైరతాబాద్, జనవరి 31 (జనం సాక్షి) :** నిమ్స్ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తున్న పలువురు ఉద్యో గులు శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఆసు పత్రి మొదటి అంతస్థులోని లెర్నింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్ నగరి భీరప్ప వారిని ఘనంగా సత్కరించి, వారు ఆసుపత్రికి అందించిన సేవల్ని కొనియాడారు. పదవీ విరమణ పొందుతున్న వారిలో ఆర్.పద్మా లత అసిస్టెంట్ రిజిస్ట్రార్, వి.కుమార స్వామి సీని యర్ టెకినికల్ ఆఫీసర్, సయ్యద్ తాజుద్దీన్ హు స్సేన్ కద్రి ఈసీజీ టెకినీషియన్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ లిజా రాజశేఖర్, డా.నాగేశ్వర్ రావు, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ డా.శాంతివీర్, సత్య గౌడ్, మార్తా రమేష్, శ్రీనివాసులు, శ్రీనివాస్ రావు, వివిధ ఉద్యోగుల సంఘ నాయకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసంగించారు.

# నిరుపేద ప్రజలకు రుణాల పేరుతో మోసం

- ఈఎంఐలా పేరుతో క్రూరంగా హింస
- సిపిఎం పార్టీ జిల్లా కార్య వర్గ సభ్యులు కే.శ్రీనివాస్



**తాండూరు జనవరి 31(జనంసాక్షి) :** అభం శుభం ఎరుగని నిరుపేద ప్రజలకు రుణాల పేరుతో మోసం చేస్తున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్య వర్గ సభ్యులు కే.శ్రీనివాస్ పేర్కొన్నారు.తాండూరు నియోజక వర్గంలో మైక్రో ఫైనాన్స్ సంస్థలు, చోళ మండలం సంస్థ మరియూ ఇతర అనేక ప్రైవేటు సంస్థలు తాండూరు పట్టణం తోపాటు ఇతర ప్రాంతంలో ఈ సంస్థలు నిరుపేద లైన వారిని ఆసరా చేసుకొని అప్పు ఋణమును బలవంతముగా ఎగ్జిక్యూటివ్ లా ద్వారా ఇప్పిస్తున్నాయి. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్య వర్గ సభ్యులు కే.శ్రీనివాస్ మాట్లాడుతూ అప్పుధారులు అనారోగ్యంగా ఉన్న కూడా వారిని మాటలతో చేతలతో హింసించి ఈయంఐలను దౌర్జన్యంగా రాబట్టు తున్నారు.అలాగే నిరు పెదలను,అప్పుల ఊబిలోకి లాగుతున్నారు. ఈయంఐలను ఒక నెల సరి వాయిదా తప్పినా..ఇంటికి వెళ్లి క్రూరంగా అడా వరని చూడకుండా కుటుంబ సభ్యులను హింసిస్తున్నారు. ఎంతోమంది మనో వేదనకు గురై చనిపోతున్నారు. అసలు ఏమీజరుగుతుంది. ఆర్.బి.ఐ ఏమిచేస్తున్నది. ఈ సంస్థలు ఆర్‌బిఐ గైడ్ లైన్స్ నూ దిక్కరిస్తున్నారు.కావున సి.పి.యం పార్టీ తరపున జిల్లా కార్య వర్గ సభ్యునిగా సంస్థలనూ హెచ్చరిస్తూ సమస్యను ప్రభత్వ అధికారులు, ప్రజానాయకులు చర్య తీసుకోవాలని కోరారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలు నివారించాలి

**మేడిపల్లి ఎస్సై ఉదయభాస్కర్**



**బోడుప్పల్-జనంసాక్షి :** ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలను పూర్తిగా నివారించాలని మేడిపల్లి ఎస్సై ఉదయభాస్కర్ తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమం డిపో మేనేజర్ కే కవిత ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. డ్రైవర్లు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయటం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని, నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని కోరారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలు నడపటం వల్లనే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరుగుతుందని చెప్పారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి నిబంధనలను పాటించాలన్నారు. డిపో మేనేజర్ కే కవిత మాట్లాడుతూ డ్రైవర్లు మానసిక ప్రశాంతతతో విధులు నిర్వర్తించాలని, సెల్ఫోన్ డ్రైవింగ్, మద్య సేవించి డ్రైవింగ్ చేయరాదని సూచించారు. వాహనాలలో ప్రయాణించే అందరి ప్రాణాలు డ్రైవర్ల చేతులలో ఉంటాయని, అలాంటి డ్రైవర్ నిరంతరం అప్రమత్తత, బాధ్యతతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్తమ డ్రైవర్లను శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చర్చ



**అబ్దుల్లాపూర్మెట్ ,జనవరి 31 (జనం సాక్షి):** అబ్దుల్లాపూర్మెట్ పరిధిలోని బాటసింగారం పండ్ల మార్కెట్లో హమాలీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాది రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కర చారి, మార్కెట్ సెక్రటరీ శ్రీనివాసులతో హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న అన్లోడింగ్, లోడింగ్ యూనిఫామ్, లైసెన్స్ వంటి ప్రధాన సమస్యలపై చర్చ జరిగింది. చైర్మన్, వైస్ చైర్మన్, మార్కెట్ సెక్రటరీలు సమస్యలను స్వీకరించి, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు.అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ను సిపిఐ నాయకులు సన్మానించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ అజ్మీర్ హరి సింగ్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కేతరాజు నరసింహ, సైదులు ముదిరాజ్, ఫుట్ మార్కెట్ యూనియన్ అధ్యక్షులు ఎండి షరీఫ్, ప్రధాన కార్యదర్శి చిన్న గౌడ్, కోశాధికారి మేతరు పోచయ్య, రాములన్న, శంకర్ నాయక్, మున్న, కె. కృష్ణ, రాజా, ముస్తఫా, చంద్రశేఖర్, అంజాద్ ఖాన్, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం హమాలీ కార్మికుల హక్కులను పరిరక్షించేందుకు, వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఓ కీలక వేదికగా నిలిచింది.

## శివనామ స్మరణతో మారు మోగిన టేకులపల్లి గ్రామం

### శివ స్వాముల దర్శనాలతో కిటకిటలాడిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం



**మోమిన్ పేట జనవరి 31( జనం సాక్షి) :** మోమిన్ పేట మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం శివ స్వాముల దర్శనాలతో కిటకిట లాడింది గ్రామమంతా శివనామ స్మరణతో మారు మోగింది శివ స్వాముల ఆధ్వర్యంలో 108 ఘటాలతో ఘటాభిషేకం నిర్వహించారు వేలాది మంది శివ స్వాములు ఒకే చోట హాజరై ఘటాభిషేకంలో పాల్గొన్నారు ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమైన శివ స్వాముల గ్రామంలోని దుర్గమ్మ దేవాలయం నుండి ప్రారంభమైన ఊరేగింపు గ్రామంలోని విధుల గుండా ఊరేగింపు జరిపి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయానికి చేరుకున్నారు అక్కడ భక్తిశ్రద్ధలతో 108 ఘటాలతో ఘట్టాభిషేకం నిర్వహించారు ఈ ఘటభి షేకం కార్యక్రమానికి వికారాబాద్ సంగారెడ్డి సదాశివపేట శంకర్ పల్లి పరిగి తాండూర్ వంటి దూర ప్రాంతాల నుంచి శివ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు శివ స్వాములకు వారితో వచ్చిన భక్తులందరికీ పిఎసిఎస్ చైర్మన్ బండ విష్ణు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు టేకులపల్లి శివ స్వాముల బృందం పాల్గొన్న భక్తులకు ఆలయ ఆవరణలో త్రాగునీటి వసతి భోజనాలు వంటి సదుపాయాలు కల్పించారు ఈ కార్యక్రమంలో శివ స్వాముల బృందం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## సోలార్ ప్లాంట్ కోసం భూమిని పరిశీలిస్తున్న తాహసిల్దార్ విజయ్ కుమార్

**కొడంగల్, జనవరి 31 (జనం సాక్షి ):** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం రుద్రారం గ్రామంలో సోలార్ ప్లాంట్ కోసం శుక్రవారం రోజు తాహసిల్దార్ బి.విజయకుమార్ సర్వే నంబర్ 151 గల భూమి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం నర్సరీ మొక్కలను కూడా పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉషశ్రీ,ఆర్ఐ రాఘవేందర్,సర్వేయర్ మహేష్, ఎఈ, ప్రవీణ్, ఏపిఎం,వెంకన్న, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.